నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 12 సంచిక: 107 శనివారం, 14 సెప్టెంబర్ 2024 పేజీలు - 6 వెల : 3/-







## హైడ్రా చట్టబద్ధతను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్




హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ : చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రె-స్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)పై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తీసుకొచ్చిన జీవో 99 చట్టబద్ధతను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలైంది. జీహెచ్ఎంసీ యాక్ట్ కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని అడిగారు. హైడ్రా చట్టబద్ధతను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడంపై ఆగ్రహం వెలిబుచ్చారు. వివరణ తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. జీవో 99పై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూల్చేశారని పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసినట్లు కోర్టుకు పిటిషనర్ తెలిపారు. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## క్రేడాస్ ఫార్మసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: సూర్యాపేటలో క్రేడాస్ ఫార్మసీ రెండవ బ్రాంచ్ ప్రారంభం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13 (వాస్తవ తెలంగాణ న్యూస్) :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన మందులను అందిస్తున్న క్రేడాస్ ఫార్మసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్రేడాస్ ఫార్మసీ వేర్ హౌజ్ మేనేజర్ మాధవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాస్ ఫార్మసీ రెండవ బ్రాంచ్ ను పాస్టర్ బొజ్జ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభింపజేసి మాట్లాడారు.క్రేడాస్ ఫార్మసీ ఎండి శ్రీధర్ సారథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన మెడిసిన్ లను అందించేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఈ బ్రాంచ్ ఎనిమిదో బ్రాంచ్ అని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు.క్రీడేస్ ఫార్మసీ అన్ని రకాల మందులను ప్రజలకు రాయితీ ధరలతో అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జనరిక్ మెడిసిన్ లో 20 శాతం రాయితీ,జనరిక్ లో శాతం జనరల్ మెడిసిన్ లో 5% రాయితీని అందించడంతో పాటు ఫ్రీ హోమ్ డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రీడాస్ ఫార్మసీ బ్రాంచ్ లను సూర్యాపేటలో జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బొడ్డు రాజేశ్వరి రామకృష్ణ,క్రీడస్ ఫార్మసీ సీఈవో బాలాజీ,ఫార్మా సిస్టు శ్రీకాంత్, కుమార్,తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసిన డీ ఎం శ్రీధర్




వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజిగిరి జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులను చదువులో ప్రోత్సహించడానికి ఉడత భక్తిగా ఏ డి సి నరసింహ, మహమ్మద్ రషీద్, శ్రీను, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సంవత్సరం పాటు ఉచిత బస్ పాస్ లను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ విల్లియమ్స్ సమక్షంలో రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్ చేతుల మీదగా 100 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాణిగంజ్ డి ఎం శ్రీధర్ మాట్లాడుతూ, కొంతమంది పేద విద్యార్థులు రవాణా సౌకర్యం లేక మధ్యలోనే చదువు మానేస్తున్నారని, అలాంటి విద్యార్థులకు చేయూతనివ్వడానికి తమ సిబ్బంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అందజేయాలని మంచి ఆలోచనతో ముందుకు వచ్చిన తమ సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ విలియంస్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు బస్సు పాసులు అందజేసిన రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్, వారి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో రాణిగంజ్ డిఎం శ్రీధర్, ఎడిసి నరసింహ, మహమ్మద్ రషీద్, శ్రీను, ధర్మేందర్, కండక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం



**- కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ న్యూస్) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో నేటి తరానికి తెలిసేలా ఆ వారసత్వాన్ని కొనసాగిద్దాం అంటూ సూర్యాపేట నుండి కడవెండికి ఎర్ర జెండాలతో మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావుపూలే విగ్రహం వద్ద షేక్ బంధగి చిత్ర పటానికి పూలమాల వేసి అమర వీరులకు జోహార్లు అర్పించి మోటార్ బైక్ ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేటి పాలకులు వక్రీకరిస్తూ తప్పుడు పద్ధతుల్లో తెలంగాణ పోరాటాన్ని ప్రచారం చేస్తుంటే దాన్ని ఖండిస్తూ సెప్టెంబర్ 13 నుండి సెప్టెంబర్ 18 వరకు తెలంగాణ సాయుధ పోరాటా ప్రాముఖ్యతను చాటి చెప్పాలని ఈరోజు కడవెండి గ్రామానికి బయలుదేరి అక్కడ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద జోహార్లు అర్పించి అక్కడి నుంచి బంధగి స్థూపం వద్దకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు తెలిపారు.కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్ర జెండా పట్టి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేసి మూడువేల గ్రామాలను విముక్తి చేశారన్నారు. ఈ సమయంలో పటేల్ నెహ్రూ సైన్యం నైజాం నవాబుని లోబర్చుకుని తెలంగాణ ప్రజల మీదికి వారి సైన్యాన్ని పంపిస్తే మహిళలు, పిల్లలు అనే తేడా లేకుండా తెలంగాణ ప్రజల్ని 4,000 మందిని అతి కిరాతకంగా ఊస కోత కోశారు అన్నారు. అలాంటి నీచమైన చరిత్రని తెలంగాణ విలీనం, విమోచన పేరు తోటి పాలకులు ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు.తెలంగాణ ప్రజలను మోసం చేసి తెలంగాణని భారతదేశం లో కలిపిన సెప్టెంబర్ 17 విలీనం, విమోచన కాదు ముమ్మాటికీ అది విద్రోహ దినమే అని దీనిని మాస్ లైన్ పార్టీ కార్యకర్తలు అన్నిచోట్ల జరిపి ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, నాయకులు కరుణాకర్,మహేష్, సంతోషి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ విడుదలకు రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశం..



### బెయిల్ బాండ్‌కు ఆమోదం

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. బెయిల్ బాండ్‌ను రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించగా.. ఆమోదించింది. కేజ్రీవాల్‌ను విడుదల చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కేజ్రీవాల్ తరఫు న్యాయవాదులు రూ.10 లక్షల బెయిల్ బాండ్, అంతే మొత్తానికి ఇద్దరు పూచీకత్తును కోర్టుకు సమర్పించడంతో ప్రత్యేక న్యాయమూర్తి రాకేశ్ సియాల్ ఉత్తర్వులు జారీ చేశారు. కేజ్రీవాల్‌ను ముందస్తుగా విడుదల చేసేందుకు ప్రత్యేక మెసెంజర్ ద్వారా విడుదల వారెంట్ పంపాలన్న డిఫెన్స్ లాయర్ల అభ్యర్థనను సైతం కోర్టు అంగీకరించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. జూన్ నెలాఖరులో కేజ్రీవాల్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. దాదాపుగా విచారణ ముగింపు దశకు చేరుకున్నామని సీబీఐ కోర్టుకు తెలిపింది. కేసులో నిందితులను విచారించేందుకు రిమాండ్ తప్పదని పేర్కొంది. మద్యం పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సీఎం కేజ్రీవాల్ ప్రస్తుతం సీబీఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా ఈ కేసులోనూ సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన కొద్దిగంటల్లోనే తిహార్ జైలు నుంచి విడుదలవనున్నారు.

## ఆటో డ్రైవర్లు అవగాహన



- వృత్తి ని గౌరవించండి, బాధ్యతగా ఉండాలి.
- ప్రయాణికుల పట్ల మర్యాదగ ప్రవర్తించాలి.
- అన్ని అనుమతులు కలిగి ఉండాలి.
- ప్రమాదంలో గాయపడ్డ వారిని అక్కడే వదలకుండా ఆసుపత్రి తరలించాలి.
- కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయి, రోడ్డు ప్రమాదాలు అతి తీవ్రంగా పరిగణిస్తాం.

సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 13 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో మాట్లాడిన సూర్యాపేట సబ్ డివిజన్ %ఋస్రా% రవి. సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక పబ్లిక్ క్లబ్ నందు ఆటో డ్రైవర్లకు పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, %ూ×% సాయిరాం, పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూర్యాపేట %ఋస్రా% రవి గారు పాల్గొని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టాలపై రు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా %ఋస్రా% మాట్లాడుతూ ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథం, ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలి, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి, ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలి అని అన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలి, డ్రైవర్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. నిబంధనల మేరకు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలి అన్నారు. రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించవొద్దు, ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దు, బాధ్యతగా నడుచుకోవాలి అన్నారు. ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే ఆటో సీజ్ చేయడం జరుగుతుంది. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. సరదాకు ఆటోలు నడిపే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాము. పాఠశాల, కళాశాల విద్యార్థినిలను తీసుకెళ్లే వారు విద్యార్థినిలను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి. కొత్త చట్టాలలో రోడ్డు ప్రమాదాలను తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నారు, ప్రమాదం జరిగితే క్షతగాత్రులను అక్కడే వదిలేయకుండా తక్షణం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి, క్షతగాత్రులను ప్రమాదం స్థలంలో వదిలేసి పారిపోతే కఠిన చర్యలు ఉంటాయి అని అన్నారు.కాలం చెల్లిన ఆటోలను రోడ్లపై కి తీసుకురావొద్దు, వాతావరణ కాలుష్యం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి. అనుమానిత వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి, సమాజంలో నష్టం కలిగించే గంజాయి, గుట్కా, ఇతర నిషేధిత వస్తువులు, నకిలీ సరుకులు రవాణా చేయవొద్దు అని తెలిపినారు. ప్రయాణిస్తున్న వారు విలువైన వస్తువులు, బ్యాగ్ లు, ఇతర వస్తువులు మర్చిపోతే వారికి, లేదా పోలీసు వారికి అప్పగించాలి అని కోరినారు.సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్ గారు మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో పరిస్థితులకు అనుగుణంగా ఆటోలు నడపాలి, బస్సులు వచ్చి పోయే మార్గంలో అడ్డంకులు కలిగించవద్దు అని కోరారు. ఆటో నడిపే పద్దతిలో, డ్రైవర్ నడవడికలో మార్పు అనేది రావాలి, సూర్యాపేట ఆటో డ్రైవర్లు మంచి పేరు తెచ్చుకుని ఆదర్శ%శీ%గా ఉండాలి అన్నారు ఆర్టీసీ %ణవీ% అన్నారు. పోలీస్ కళాబృందం వారు పాటలతో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ సురేందర్, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ %ంఱ% సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కొండ మల్లేశం గౌడ్



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: మండలలోని నిదానపల్లి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద రామన్నపేట జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కొండ మల్లేశం గౌడ్ దంపతులు పురో హితులు బేతాజీ శశిధర్ శాస్త్రి చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు,రైతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకున్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు.




వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో బేస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్ట్ సవా సొసైటి వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించాలి..గురువులను పూజించాలి... కులమత బేదాలను విడిచి పాఠశాల అభివృద్ధి కోసం పెద్దలంతా ఒకతాటిపైకి వచ్చి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం డి.స్వామి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు , ఉపేందర్ జి ,మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, అర్గనైజర్ వేముల సైదులు , మిర్యాల రామకృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి, రాజన్ బాబు, భద్రయ్య , అంగన్వాడీ టీచర్లు ఉమా , సుధ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ ): అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ మునిసిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్లతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు , చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హౌస్ అరెస్ట్





ఉప్పల్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి నుండి ఎమ్మెల్యే ఇంటి ముందు పహారా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు. మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో నిర్బంధాలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టి తీరుతామని వెల్లడించారు.

# టి ఎక్స్ ఆసుపత్రిలో అరుదైన మెదడు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి



ఉప్పల్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ): ఆధునిక వైద్య శాస్త్రంలో మరో ముందడుగుగా, టీ ఎక్స్ ఆసుపత్రి వైద్యులు 26 ఏళ్ల యువకుడిపై అరుదైన మరియు క్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ రోగి రోజుకు 5–10 సార్లు వచ్చే నిరంతర ఫోకల్ సీసర్స్ ( మూర్ఛ వ్యాధి) తో బాధపడుతు ఉండేవారు. రోగికి ప్రసంగ ప్రాంతానికి సమీపంలో ఉన్న మెదడులో ట్యూమర్ ఉండటం గుర్తించారు, ఇది శస్త్రచికిత్స సమయంలో దెబ్బతింటే శాశ్వత ప్రసంగ లోపం వచ్చే ప్రమాదం ఉంది. న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల నేతృత్వంలోని వైద్య బృందం అప్రమత్తంగా 'అవేక్ క్రానియోటమీ' అనే ప్రత్యేక శస్త్రచికిత్సను ఎంచుకుంది. ఈ విధానం ముఖ్యంగా ప్రసంగ మరియు మోటార్ నియంత్రణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ట్యూమర్లను తొలగించేందుకు ఉపయోగిస్తారు. 'అవేక్ క్రానియోటమీ'లో రోగి శస్త్రచికిత్స జరుగుతున్నప్పుడు పూర్తిగా మెలుకవలో ఉంటారు, తద్వారా ప్రసంగం మరియు మోటార్ క్రియలను పరిశీలిస్తూ, పరీక్షలు చేస్తూ, శస్త్రచికిత్స కొనసాగించవచ్చు. డాక్టర్ కీర్తికర్ రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, మిస్టర్ రవీంద్ర రెడ్డి ల మేనేజ్మెంట్ బృందం సహకారంతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల, టి ఎక్స్ గ్రూప్ ఆసుపత్రుల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ వోడ్నాల మాట్లాడుతూ ట్యూమర్ పూర్తిగా తొలగించబడింది, రోగి ప్రసంగం లేదా మోటార్ విధులు ఏవీ దెబ్బతినలేదు. శస్త్రచికిత్స తర్వాత మూడు వారాల పాటు రోగికి ఎలాంటి సీజర్స్ రాలేదు, అలాగే అతను పూర్తిగా కోలుకున్నారు. ఈ అవేక్ క్రానియోటమీ టి ఎక్స్ ఆసుపత్రుల లోని అధునాతన వైద్య శక్తులను చాటిచెప్పింది. ప్రమాదకర న్యూరాలజికల్ కేసులను నిర్వహించడంలో మా బృందం రోగుల భద్రత మరియు మంచి ఫలితాల కోసం కట్టుబడి ఉంది. ఇది మా ఆసుపత్రి కొత్త ప్రామాణికాలను సృష్టిస్తోంది అని శ్రీకాంత్ వోడ్నాల తెలిపారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి





రామంతాపూర్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ):వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో ఉప్పల్ సరస్వతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో ఉప్పల్ రాఘవేంద్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో లక్ష్మినారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్ ,సరస్వతి కాలనీ అధ్యక్షులు చెర్ల సుధాకర్ రెడ్డి ,రాఘవేంద్ర కాలనీ అధ్యక్షులు బూతుర్కి రాజు గౌడ్ ,బొంగు రమేష్ గౌడ్ ,బూతుర్కి శ్రీరాములు ,పాలడుగు సంతోష్ ,బిక్కుమళ్ల రమేష్ ,వెంకటేష్ శ్రవణ్ గౌడ్ ,నవీన్ గుప్తా ,సంతోష్ గుప్తా ,నాగేశ్వర్ రావు గారు ,సురేందర్ రెడ్డి ,సుధాకర్ ,వెంకట్ రెడ్డి ,నాగరాజ్ ,పూర్ణ ,బిక్షపతి చారి ,బ్రహ్మ చారి ,ప్రసాద్ ,మధు బాబు సాయి ,జాకీర్ ,మీసాల రాములు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నేత నేర్ధం భాస్కర్ గౌడ్ అరెస్ట్




చిలుకానగర్, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ ): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో శుక్రవారం అరికెపూడి గాంధీ ఇంటికి వస్తానని పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టుల పర్వం కొనసాగింది. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి, నేర్ధం భాస్కర్ గౌడ్ ను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసుల నిర్బంధం అధికమైందని వెల్లడించారు. టిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత విధానాలు వివరిస్తుందని అన్నారు. హైదరాబాద్ ఉనికిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత విధానాన్ని అనుసరిస్తుందన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టిఆర్ఎస్ నాయకులు మహేందర్, సత్యరాజ్ గౌడ్, ఐలేష్, సంతోష్, సుధాకర్, నరసింహ తదితరులు ఉన్నారు.

# అరెస్టులకు అధరం కేసులకు బెదరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





**–అర్ధరాత్రి నుండి కార్పొరేటర్ ఇంటి ముందు పోలీస్ పహారా**

**–ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్**

చిలుకానగర్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ): చిలుకానగర్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను ఉప్పల్ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు.. మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం.. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి తీరుతామని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ ,ముద్దం శ్రీనివాస యాదవ్, రామానుజన్, బాణాల నారాయణరెడ్డి ,శ్యామ్, బాలు తదితరులు ఉన్నారు.

# సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు: సీపీఎం



ఉప్పల్, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ ): సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఉప్పల్ సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ సర్కిల్ సిపిఎం కార్యదర్శి జే. వెంకన్న మాట్లాడుతూ ఆయన ఆశయాల కొరకు పని చేద్దామని నినాదాలు చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఏచూరి పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమేనన్నారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి అడుగుపెట్టి దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా జాతీయ రాజకీయాల్లో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం కోసం ఏచూరి నిరంతరం పోరాడారన్నారు. శ్రామికులు, రైతుల కోసం నిరంతరం పోరాటం చేసిన నేత ఏచూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే వెంకన్న ఉప్పల్ సర్కిల్ కమిటీ సభ్యులు భీష్మాచారి, ఎండి గౌస్, ఉపేందర్, పద్మ, వై.వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు ఊర్మిళ, ఆంజనేయులు, వెంకటేష్, ఎల్లయ్య, సైదులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలలో రాణించిన సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు





**– పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన స్కూల్ కరస్పాండెంట్ గడ్డం సాయికిరణ్**

రామంతాపూర్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ): మండల స్థాయి క్రీడ పోటీలలో కబడ్డీ అండర్ –14 గర్ల్స్ విభాగంలో సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థినిలు ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారు. అండర్ –17 బాయ్స్ కబడ్డీ మ్యాచ్ విభాగంలో ద్వితీయ స్థానాన్ని సత్యసాయి స్కూల్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. మార్చి 1న మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను సత్య సాయి స్కూల్ ఆఫ్ గ్రూప్ కరస్పాండెంట్ గడ్డం సాయికిరణ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు అవసరమైన తర్ఫీదు ఇస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఆయన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపి

# ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

ఉప్పల్, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ ): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో ఈరోజు అరికెపూడి గాంధీ ఇంటికి వస్తానని పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి, ఉద్యమకారుడు కొంద్ర హనుమంతు, సీనియర్ నాయకులు అన్య బాలకృష్ణ, బింగి భరత్ గౌడ్, వేముల వెంకట్ రెడ్డి, సురవి సత్యపాల్ రెడ్డి, బిఆర్ఎస్ ఉప్పల్ యువజన అధ్యక్షుడు అరటికాయలు వంశీ కృష్ణ ముదిరాజ్ లను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో




పోలీసుల నిర్బంధాలు అధికమయ్యాయని ఆరోపించారు.

# శివపుత్ర వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:శుక్రవారం రోజు స్థానిక హనుమాన్ నగర్ లో శివపుత్ర వినాయక మండలి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అర్జున్ స్వీట్ హౌస్ సత్యం వైన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దిటి బాలరాజు ముఖ్యఅతిథిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వడ్లూరి శ్రీనివాస్ వడ్లూరి రాములు గాదం విజయ నందు కళ్లపల్లి నాగేశ్వరరావు కొయ్యడ మల్లేష్ కొయ్యడ రమేష్ కాశిపేట సదానందం సిహెచ్ చంద్ర మొగిలి నామగిరి శ్రీనివాస్ సుద్దమల రాజు సన్నీ బాయ్ రమేష్ కుక్క రాజయ్య దశరథం శివకుమార్ రామ్ కోయిల మల్లేష్ రమేష్ సుధ మల్ల రాజు సురేష్ ప్రసాద్ తదితరులు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వరూప్ రెడ్డి కాలనీలో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ స్వరూప్ రెడ్డి కాలనీలో కాలనీ అధ్యక్షులు పంగా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సరూప రెడ్డి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హబ్సిగూడ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి





హబ్సిగూడ, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ ): హబ్సీగూడ వీధి నెంబర్ -8 లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు జనం పల్లి వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి,గరిక సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై రాళ్ల దాడి

**ఖండించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**గుమ్మడిదల మండల బీఆర్ఎస్ నాయకులను అదుపు తీసుకున్న పోలీసులు**

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్



రెడ్డి పై శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దౌర్జన్యంగా ఇంటిని ముట్టడించి రాళ్లతో దాడి చేయడం అమానిసమని దీనిని టిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ పిలుపుమేరకు పిలుపుమేరకు కౌశిక్ రెడ్డి మద్దతుగా గోవ-ర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్ తరులుతుంటే గుమ్మడల పోలీస్ స్టేషన్ పరిధిలో బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులో తీసుకొని వ్యక్తిగత పూజిత విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవ-ర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జాతిపిత కెసిఆర్ సాధ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంగతి తెలంగాణ ప్రజలందరూ ఎప్పుడు మర్చిపోరు అన్నారు అలాంటి తెలంగాణ రాష్ట్ర పార్టీని వెన్నుపోటు పొడిచిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ లాంటి వ్యక్తిని తెలంగాణ ప్రజలు ఎప్పుడు క్షమించరన్నారు. కెసిఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయం పాటిస్తున్నారని వెంటనే కౌశిక్ రెడ్డికి అరకపూడి గాంధీ క్షమాపణ చెప్పి దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, గౌరీశంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, రాజశేఖర్, సూర్యనారాయణ, అమ్మగా రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి వాసుదేవ రెడ్డి, రమేష్, బీరప్ప, నరహరి, తుపాకుల రాజు, గోపాల్, హరికృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరిమాత మౌన అనుష్టాన దీక్ష విరమణ మహోత్సవం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆరూర్ గ్రామం శ్రీ శ్రీ శ్రీ చిత్తశుద్ధి యోగ తపస్విని బాలయోగిని అక్కమహాదేవి శబరిమాత ఆశ్రమం లో.భక్తులు మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుండి ప్రతి శ్రావణమాసంలో (అనుష్టానం )తపస్సులో కి వెళ్లి 41 రోజు మౌన అనుష్టాన దీక్షలో నిమగ్నమై ఉంటారు 14శనివారంనాడు ఉ.9:25. లకు రుద్రాభిషేకం లక్ష పుష్పా-ర్చనలతో దీక్ష విరమణ చేయనున్నారు. అనంతరం ఆశ్రమం నుండి పల్లకి సేవలో బాలయోగిని అక్క మహాదేవి




భక్తులు భజనలతో కోలాటాలతో భారీ సంఖ్యలో ఘనంగా ఊరేగింపు లో పాద పూజల తో సత్కరిస్తారు అనంతరం ఆశ్రమంలో అన్న ప్రసాదాలు స్వీకరిస్తారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయనున్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారోత్సవ సభ



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ ఎ%శీ% ఐఎంకు భయపడి బిఆర్ఎస్ ప్రభుత్వం విలీన దినోత్సవం జరపలేదు: మతోన్మాద శక్తుల వక్రీకరణ తిప్పికొట్టండి: తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్తృత ప్రచారం చేయాలి: సి పి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని నేడు మతోన్మాద శక్తులు బిజెపి నేతలు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేలా హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించేలా కుట్రలు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అన్నారు. శుక్రవారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభకు ముఖ్య అతిథిగా హాజరైన క సిపిఐ రాష్ట్ర సహా-యయ కార్యదర్శి బాల మల్లేష్ బి కె ఎం యు రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతయ్య తో కలిసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి భయపడి విలీన దినోత్సవాన్ని జరపలేదన్నారు. కర్ణాటక , మహారాష్ట్రలో అధికారికంగా విలీన దినోత్సవం జరుపుతున్నప్పుడు తెలంగాణ లో జరిపించేందుకు ప్రభుత్వం ఎందుకు చేయడం లేదన్నారు. మత చాందసవాద కుట్రలను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. తెలంగాణ చరిత్రకు సంబంధం లేని కొంతమంది మత చాందసవాదులు తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగులను పూస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. నైజాం పాలనలో వేల ఎకరాల భూముల ఆక్రమణలకు గురయ్యాయని మహిళలపై అత్యాచారాలు , ఆగయిత్యాలు క్రూరమైన శిక్షలు విధించే వారిని చెప్పారు. ఈ కష్టాల నుండి ఎలా బయటపడాలని ఆలోచిస్తున్న సమయంలో ఆంధ్ర మహాసభ ఉద్యమం ప్రారంభమైందన్నారు. సిపిఐ పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించింది అన్నారు. తెలంగాణలో లౌకిక ప్రజాస్వామ్యం కొరకు ప్రతి ఒక్కరు ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కోరారు. పేదలకు ఇండ్లు, భూములు పంచిన ఘనత సిపిఐ దన్నారు.ఈ కార్యక్రమంలో క్రాంతయ్య, సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రకాష్ రావ్, నాయకులు షఫీ అహ్మద్, తాజోద్దీన్, రహేమాన్,వినోద, బుజ్జమ్మ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, ముస్తఫా, సాదిక్ అలీ, పాడి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, పెంటయ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ మండే మార్కెట్ ఉప్పల్ మున్సిపల్ ఆఫీస్ సెవెన్ హిల్స్ కాలనీ పంగ స్వరూప్ రెడ్డి కాలనీ ఆధ్వర్యంలో అద్వర్యం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో, సల్ల ప్రభాకర్ రెడ్డి, హనుమంతు, రాఘవేందర్, నరేష్ గిరి మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



## రూ.25 లక్షల నజరానా బుచ్చిబాబు విజేత హైదరాబాద్‌కు భారీ ప్రైజ్‌మనీ



**-హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు**

**ఉప్పల్, సెప్టెంబర్ 13 ( వాస్తవ తెలంగాణ ):** హైదరాబాద్ క్రికెట్ జట్టుకు హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శినపల్లి జగన్‌మోహన్ రావు భారీ నగదు బహుమతి ప్రకటించారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఆల్ ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ చాంపియన్‌గా అవతరించింది. గత రంజీ సీజన్‌లో ప్లేట్ డివిజన్‌లో అజేయ విజేతగా నిలిచిన హైదరాబాద్.. బుచ్చిబాబు



టోర్నమెంట్‌లోనూ మేటి జట్లను చిత్తు చేసింది. గత సీజన్ నుంచి ఇప్పటివరకు అజేయ రికార్డును కొనసాగించింది. దీంతో సీనియర్ మెన్స్ జట్టుకు రూ. 25 లక్షల నగదు బహుమతి అందజేస్తున్నట్టు జగన్‌మోహన్ రావు ప్రకటించారు. 'సుదీర్ఘ విరామం అనంతరం హైదరాబాద్ జట్టు బుచ్చిబాబు టోర్నమెంట్‌లో విజేతగా నిలువటం సంతోషంగా ఉంది. గత సీజన్‌లో రంజీ ప్లేట్ చాంపియన్‌గా నిలిచాం. ఈ సీజన్లో రంజీ ఎలైట్ చాంపియన్‌గా నిలువాలనేది నా



లక్ష్యం. క్రికెటర్లకు, సహాయక సిబ్బందికి అవసరైన సహాయ సహకారాలు హెచ్‌సీఏ అందించేందుకు సిద్దంగా ఉంది' అని జగన్ అన్నారు. 'హైదరాబాద్ ఈ సీజన్లో గెలవటం అలవాటుగా మార-ృచుకున్నది. సొంతగడ్డకు ఆవల సాధించిన విజయం ఎప్పుడూ ప్రత్యేకమే. బుచ్చిబాబు ట్రోఫీ సైతం ఈ కోవలోకే వస్తుంది. రానున్న రంజీ సీజన్ కోసం హైదరాబాద్ క్రికెటర్లు సిద్ధం కావాలి. ప్రధానంగా బౌలర్లు ప్రతికూల పరిస్థితుల్లోనూ పట్టువదలని ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. పిచ్ నుంచి సహకారం దక్కకపోయినా రెండు ఎండ్‌ల నుంచి బ్యాటర్లపై ఒత్తిడి పెంచటం ముఖ్యం. ఇది హైదరాబాద్ బౌలర్లు సాధన చేయాలి' అని భారత మాజీ క్రికెటర్, పేస్ దిగ్గజం వెంకటేశ్ ప్రసాద్ అన్నారు. బుచ్చిబాబు ట్రోఫీతో హైదరాబాద్‌కు చేరుకున్నకెప్టెన్ రాహుల్ సింగ్, కోచ్ చటర్జీ, జట్టును శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్రికెటర్లు, సహాయక సిబ్బందితో అధ్యక్షుడు జగన్, కార్యదర్శి దేవరాజ్ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి ఏ ఉపాధ్యక్షులు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రెటరీ బసవరాజు, ట్రెజరర్ సీజే శ్రీనివాస్ రావు, హెచ్‌సీఏ సీనియర్ సభ్యుడు ఆగమ్ రావు, సీఈవో సునీల్ తదితరులు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సదాశివపేట వార్తలు తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల నుండి ఈ సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము ద్వారా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను కళాశాల అధ్యాపక బృందము ఘనంగా సన్మానించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ సంవత్స-రము రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు తమ కళాశాల నుండి డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్ ,డాక్టర్ మల్లిక ఎంపిక కావడము కళాశాలకే గర్వకారణమని, ఒకే కళాశాల నుండి ముగ్గురికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం పట్ల అధ్యాపక బృందము సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది, కళాశాలలో హరితహారం, గ్రీన్ లైబ్రరీ ఏర్పాటు, రోసా గార్డెన్ ఏర్పాటు, ఆధునిక పద్ధతులలో విద్యాబోధన చేయడము వంటి వాటి వల్ల, రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించిన హరితహారం కార్యక్రమములో పాల్గొనడం, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విద్యార్థులను భాగసా-్వములను చేయడము వంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాలకు మూడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రావడం జరిగిందని



తెలిపినారు. కళాశాలలో అధ్యాపక బృందము సమిష్టిగా అన్ని కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా తమకు అవార్డు రావడం జరిగిందని, ప్రధానంగా ఈ అవార్డులలో కళాశాల ప్రిన్సిపల్ సహకారము చాలా ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన అధ్యాపకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రావు, అధ్యాపక బృందము అధ్యాపకేతర బృందము తదితరులు పాల్గొన్నారు

## సీతారాం ఏచూరి కి ఘనంగా నివాళి

నర్సాపూర్, వాస్తవ తెలంగాణ : సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో గురువారం మరణించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివార్లు అర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కదారి నాగరాజు మాట్లాడుతూ దేశ స్థాయిలో రాజకీయాలపై సరైన విశ్లేషణలతో పార్టీ ఎదుగుదాలకోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఏచూరి లేకపోవడం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొస్తున్న అనేక సందర్భాలలో రాజీ లేని పోరాటాలు చేస్తూ ముందుకు తీసుకెళ్లిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. తెలుగు రాష్ట్రంలో పుట్టి, ఢిల్లీ నుండి దేశ రాజకీయాలనే ప్రభావితం చేసేలా ఏదగడం అంటే అయన కృషి, పట్టుదాల, త్యాగం అంతులేనిదన్నారు. పోరాటాల సమయంలో అనేక అటుపోట్లు వచ్చిన దేనికి



లొంగకుండా పార్టీ ఎదుగుదాలకు అహర్నిశలు పోరాడిన వ్యక్తి నేడు లేకపోవడం అంటే పార్టీ నమ్మలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూషణం, నర్సింలు, శేఖర్, చంద్రయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట బీఆర్ఎస్ నేతలు అరెస్ట్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : యాదాద్రిభువనగిరి: మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ కు నిరసనగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్ బయలుదేరనున్న రామన్నపేట బీఆర్ఎస్ పార్టీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం నాయకులు బద్దుల రమేష్ రేఖ యాదయ్య ఎండి ఆమీర్ బత్తుల వెంకటేశం మిర్యాల మల్లేశం బొడ్డుపల్లి రాజు బొడ్డు శ్రీకాంత్ రేఖ సాయి తదితరులు పాల్గొనారు.




## పేదలకు వరం కల్యాణ లక్ష్మి



### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలికల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా నిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శుక్రవారం రామన్నపేట పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని మంజూరైన 99 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్




పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి ని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఎస్ఎఫ్ఐ నివాళులు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సిపిఎం




జాతీయ ప్రధాన కార్యదర్శి మూర్తి పట్ల రెడ్ సెల్యూట్ కామ్రేడ్ అంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో భారీ ర్యాలీ చేపట్టారు. సీతారాం ఏ చోరీ చేసినటువంటి సేవలు మర్చిపోలేని విధంగా ఉన్నాయని సంగారెడ్డి జిల్లా కమిటీ వివరించారు. జాతీయ కామ్రేడ్ నాయకుడు అయినటువంటి సీతారామ ఏచూరి కి రాగాడ సాంభూతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ, ఎస్ఎఫ్ఐ లో చురుకుగా పనిచేసిన ఏచూరిని ఆదర్శంగా తీసుకొని పనిచేస్తామని శిక్షణ తరగతుల ఏర్పాటు చరిత్రపై సదస్సు నిర్వహిస్తామన్నారు. జాతీయస్థాయిలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చేసినటువంటి కార్మిక కామ్రేడ్ అని ఆయన పేరు రావడం కార్మికులకు అండగా నిలవడం కార్మిక సోదరులు తీర్చిదిద్ది అవకాశం ఆయన కల్పించినటువంటి ఆయనకు నివాళులర్పించడం ఘనంగా ఉందని తెలిపారు. అలాగే ర్యాలీ నిర్వహించి ఆయనకు పూలమాలలు వేసి సత్కరించడం అర్హించదగ్గ విషయమని తెలిపారు.

## తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరు అయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం జరిగినది. ఎంపికైన వారికి డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ లో ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ తెలిపారు. రెడ్డీస్ ల్యాబ్ లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు 2023-2024 సంవత్సరాల్లో డీఎస్ కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా చర్య అభ్యర్థులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. రత్న ప్రసాద్ ప్రిన్సిపాల్ గారు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం అందరికీ అభినందనీయమని విద్యార్థులు తెలిపారు.




## నాగారం బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ..ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని నిరసిస్తూ ఎమ్మెల్యే అరికపూడి గాంధి ఇంటి ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపునివడంతో గాంధి ఇంటి ముట్టడిని అడ్డుకునేందుకు మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రాష్ట్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ ముందస్తు అరెస్టులు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో మేడ్చల్ కాన్సెన్సీ నాగారం మున్సిపాలిటీ మాజీ వార్డ్ నెంబర్ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ మరియు కిష్టన్నగారి లింగం టిఆర్ఎస్ నాయకులు, తుడి విగ్నేష్ టిఆర్ఎస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు మరియు కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



చేగుంట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సోమ ప్రవీణ్: సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ నేడు సీపీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో , చేగుంట మండలము లో %దీ=ూ% పార్టీ నేతలనూ ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు ఈరోజు చేగుంట మండలంలో, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి ,మాజి జడ్పిటిసిమోదం శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ ,ని మరియూ చేగుంట పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ,యాదగిరి ని ఇబ్రహీంపూర్ సర్పంచ్ ,దొరగొల్ల రాములు ,మక్కరాజ్ పేట సర్పంచ్ శ్రీనివాస్, ని డిష్ రాజు ని సీనియర్ నాయకులనూ ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**చంద్రన్న కుంట యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

సూర్యాపేట టోన్, సెప్టెంబర్ 13( వాస్తవ తెలంగాణ న్యూస్) : చంద్రన్న కుంట యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నవితరణ కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడు ప్రజలందరికి సుఖశాంతులు కలిగించాలని అన్నారు. గత 9 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా అన్న వితరణ కార్యక్రమం కూడా నిర్వహిస్తునామని అన్నారు. శుక్రవారం నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమానికి 600 మందికి పైగా వచ్చారన్నారు. గణపతి హోమం, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా వారు దాతలకు, వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల సందీప్, తాటిశెట్టి హనుమంతు, జంపాల మహేష్, దుగ్యాల నరేష్,



కక్కిరేణి నాగేందర్, సారగండ్ల సంతు, సారగండ్ల చందు, బత్తుల సాయి, మాచర్ల ఉపేందర్, రాఖి, రేవంత్ కలకోటి సాయి, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట: రామన్నపేట మండలం కక్కిరేణిలో కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కౌన్సిల్ %ద% తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల మండలి ఆధ్వర్యంలో 90 రోజులు కుట్టు శిక్షణ పొందిన అభ్యర్థునులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపడతాం మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో ఉన్న అతిపెద్ద %ద% మధ్యస్థాయి కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారు కలసి పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో సామాజిక విద్య వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ ఫ్రెండు కేటాయింపులపై చర్చ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న కంపెనీలని జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా జిల్లా అభివృద్ధికి రెండు శాతం సి ఎస్ ఆర్ ఫ్రెండ్స్ ను విడుదల చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కంపెనీ ప్రతినిధులకు యాజమాన్యాలకు సూచించారు. గతంలో సిఎస్ఆర్ పండుతో చేపట్టిన పనులను వెంటనే పూర్తి అయ్యేలా కంపెనీ ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సంబంధిత శాఖ ప్రభుత్వం అధికారులు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టిజన్ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు నర్సాపూర్ సబ్ డివిజన్ ఆర్టిజన్ జేఏసీ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులు నాగరాజు, మురళి, సురేష్, రాములు పలువురిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నర్సాపూర్ సబ్ డివిజన్ ఆర్టిజన్ జేఏసీ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏ పీ ఎస్ ఈ బి రూల్స్ వెంటనే అమలు చేయాలని, విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. పిఎఫ్ పీలింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆన్ మెన్టే కార్మి కులను పీస్ రేజర్ కార్మికులను ఎస్ పి ఎం వాళ్లను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలని అన్నారు. ఆర్టిజన్లకు కోటి రూ- పాయల ఇన్సూరెన్స్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. యూనియన్లకు అతీతంగా జేఏసీ కమిటీ పనిచేస్తుందని ఈ కమిటీ పిలుపుమేరకు ఆర్టిజన్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గౌరీ శంకర్, లక్ష్మణ్, తిరుపతి ,సత్యనారాయణ, నరేష్, చారి, సంతోష్, నాగరాజు, శేఖర్ ,లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ ,వినోద్, ప్రభాకర్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ సిబ్బంది రాజుకి సహాయం చేసినా శివాజీ సేవా సమితి

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బంది రాజుకి గత రెండు నెలలుగా వెన్నుపూస సమస్యతో బాధపడుతూ ఇంటి దగ్గరే ఉన్నాడు. ఈఎస్ఐ హాస్పిటల్లో చూపించుకుంటే డాక్టర్లు సర్జరీ చేయాలి అని అన్నారు. సర్జరీ చేసిన తర్వాత సుమారుగా ఐదు నుంచి ఆరు నెలలు విశ్రాంతి ఉండాలని అన్నారు. విశ్రాంతి సమయంలో జీతం లేనందువలన ఇంటి పరిస్థితులు భారం కావద్దని చెప్పి శివాజీ సేవ సమితి రాజు కుటుంబానికి 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. అనంతరం శివాజీ సేవ సమితి వారు మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో ప్రజల కోసం పని చేస్తున్న సిబ్బందికి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా సమితి సభ్యులు కర్ర వెంకటేశ్వరరావు, మర్రెడ్డి సతీష్ రెడ్డి, గండ్ర కమలాకర్, పోతున్నశెట్టి వెంకటేశ్వర్ రావు, వినయ్ రెడ్డి, వల్లాల శ్రీనివాస్, సురేష్



శేఖర్ రెడ్డి,జూపల్లి నరేష్, బిఎస్ఎన్ఎల్ రమేష్,రమణాచారి, సురేందర్ రెడ్డి, షాజీ పాల్గొన్నారు.

## మహిళలకు సురక్షిత ప్రయాణం కోసం బస్సు సౌకర్యం ఎస్పీ రూపేష్




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామికవాడలలో మహిళల సురక్షిత ప్రయాణానికి సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస-్సను సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రూపేష్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో చీటింగ్ సెట్లర్ బస్సు సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళాలకు సురక్షిత ప్రయాణం కోసం బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సి టీమ్స్ ద్వారా బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా మహిళలు సంగారెడ్డి జిల్లా ఎస్పీ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనం బిఎస్పి సంజీవరావు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, చెక్కుల లబ్ధిదారుల కు పంపిణీ.

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , ఆదేశానుసారం చేగుంట మండలంలో, కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు, మురడి మంజుల 60000, మడిగెల నవీన్ 33000, పొట్ట వెంకటి 25, 500, వంజరి వెంకట్12,500, మమత 17,500, రామకృష్ణ,12,000రు చెక్కులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల %దీ=ూ% పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి , మరియూతాజా మాజీ చేగుంట మండలం సర్పంచ్ పోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, మరియూ పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు సోమ సత్యనారాయణ, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.






## విద్యానగర్ లో వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13 (వాస్తవ తెలంగాణ న్యూస్) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వార్డు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూర్యాపేట 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. 45 వ వార్డులో వాసవి కాలని మరియు బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద శుక్రవారం నాడు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు వచ్చే సంవత్సరం మట్టి విగ్రహాలు పెట్టాలని, భారీ వినాయకులకు బదులుగా చిన్న చిన్న వినాయకులకే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో వార్డుకు చెందిన మహిళలు, పిల్లలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ వాయినాలు అందజేశారు. అనంతరం భక్తులకు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్



అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ దంపతలు, కుక్కడపు భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత్, ఓంకార్, మహేష్, రుషి, శివ, వినయ్, రాకేష్, చింటు, భాను, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి టౌన్షిప్ రింగ్ రోడ్డు నుంచి ఆర్ ఎఫ్ సి ఎల్ మెయిన్ గేట్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు: శుక్రవారం రోజు 39 వ డివిజన్లో ఎన్టిపిసి టౌన్షిప్ రింగ్ రోడ్డు నుంచి ఆర్ ఎఫ్ సి ఎల్ మెయిన్ గేట్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ని ఎమ్మెల్యే గారు ఏర్పాటు చేయిస్తున్న క్రమంలో 39 వ డివిజన్ పక్షాన మన జనహృదయనేత మన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ అన్న గారికి డివిజన్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఒక కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ ఖాన్ యువజన విభాగం నాయకుడు పల్లె హరీష్ రెడ్డి మాతంగి కాలనీ జుల పోశం ముండయ్య చంద్రప్రకాష్ రెడ్డి గారు ఇంచార్జ్ కుమార్ సీతమ్మ సా-రమ్మ చింటూ శాంతినగర్ యూత్ లీడర్ రాజు కాజిపల్లి నాయకులు లింగయ్య పెగడపల్లి నర-సయ్య నవలత.. బాబులు సోషల్ మీడియా ఇన్చార్జ్ అంజి కుమార్ తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ అనంతరావు కులకర్ణికి సన్మానించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం: సంగారెడ్డి



జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది (మాజీ పీపీ) అనంతరావు కులకర్ణిని ఎస్పీ రూపేష్ అభినందిస్తూ శుక్రవారం సన్మానం చేశారు. మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడికి నిన్న సంగారెడ్డి స్టేషన్ కోర్టులో మరణశిక్ష పడిన విషయం అందరికీ తెలిసినదే. ఈ కేసు పూర్వపరాలు విచారణలో పబ్లిక్ వాస్ స్యూటర్ గా పనిచేసిన అనంతరావు కులకర్ణి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసినందుకు ఎస్పీ అభినందనలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ కోటలలో ఇటువంటి న్యాయవాదులు ఉంటే దొంగలు గాని అత్యాచారం చేసినటువంటి నిందితులు గాని ఎప్పటికీ తప్పించుకోలేరని ఆయన తెలిపారు. పెద్దకోటల కంటి చిన్నకోటైనటువంటి సంగారెడ్డి కోర్టులోని మరణశిక్ష విధించడం ఊరు వాడల్లో చర్చనీయాంశంగా మారిందని ఆయన తెలిపారు. ఇలాంటి న్యాయవాదులు దేశ సేవ కోసం పాటుపడాలని ఆయన సన్మానం చేశారు. ఇలాంటి అగైతాలకు పాల్పడిన నిరాశలకు కఠిన శిక్ష అంటే ఉరిశిక్ష వేస్తేనే మరొకరు ఇంకొక పని చేయకుండా ఉంటారని ఆయన తెలిపారు. అగతాయులకు భయము అనేది ఉండాలి భయం లేకపోతే ఏ పనికైనా పురుగుతారని ఆయన తెలిపారు అనంతరావు కులకర్ణి భయం అంటే ఏంది అనేది నిరూపించాడని ఎస్పీ కొనియాడారు.

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బి ఆర్ ఎస్ నాయకులను అక్రమ%శీ%గా అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి మీడియాతో తెలిపారు. పాడి కౌశిక్ రెడ్డి అరికెపూడి గాంధీ మధ్యలో జరుగుతున్న గొడవల దృష్టిలో పెట్టుకొని ఎక్కడ బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకోలు, ధర్నాలు, చేస్తారని ముందుగా పసిగట్టి శుక్రవారం ఉదయం ఇంటివద్ద ఉన్న మమ్ములను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సిగ్గు చేటు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది కీలకపాత్ర పోషిస్తు ప్రజల పక్షాన నిలబడడం జరుగుతుంది. కానీ దీనికి విరుద్ధంగా మేము అధికారంలో ఉన్నామన్న ధీమాతో బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఏది ఏమైనాప్పటికీ మేము ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుకను మా గొంతుక ద్వారా వినిపిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ కౌన్సిలర్స్ దుర్గారెడ్డి, బొంది అరుణవెంకటగౌడ్, మామిడి వెంకటేష్, తలారి మల్లేష్, ఉమాసత్య లింగం, సిందే చంద్రం మాజీ సర్పంచులు కత్తుల




సత్యనారాయణ, లంబ రమేష్, రాజిరెడ్డి, జంగం రమేష్, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రజల ఆస్తులే వాటి రక్షణ మాధ్యేయం: మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని తూప్రాన్ పట్టణంలో గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాల రక్షణకు తూప్రాన్ మున్సిపల్ కార్యవర్గం కట్టుబడి ఉన్నామని తూ-ప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ తెలిపారు ఆమె మాట్లాడుతూ మెయిన్ రోడ్డు మీద ఉన్న పిట్టల లచ్చి ఘోరీకి సంబంధించిన భూమి వివాదం ఒకటి తూప్రాన్లో ఒక సమస్యగా రూపాంతరం చెందుతున్న సందర్భంలో మున్సిపల్ కార్యాలయం పాలక వర్గం ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు తూప్రాన్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాల, ప్రభుత్వ ఆస్తుల పట్ల చూపిన బాధ్యతను మరియు వైఖరినే ఇక ముందు కూడా తూ-ప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయము పాలక వర్గము చూపుతున్నది. అంతేకాకుండా మేము ప్రభుత్వ స్థలాల రక్షణకు కట్టుబడి ఉన్నామనే ప్రభుత్వ స్థలాలు అన్నీ కూడా ఎప్పటికైనా ప్రజలకు సంబంధించినవే. వాటిని ముందు తరాల వారి కోసం పదిలంగా రక్షించవలసిన అవ-సరం కూడా మున్సిపల్ కార్యాలయానికి మరియు పాలకవర్గానికి ఉన్నదన్నారు ఎట్టి పరిస్థితులలో మున్సిపాలిటీకి చెందిన ఆస్తులను చేజార్చుకునే ప్రసక్తి ఎంత మాత్రమూ లేదు. అంతే కాకుండా ఉమ్మడి ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా చూడవలసిన గుర-ుతరమైన బాధ్యత మున్సిపాలిటీపైన ఉన్నదనే విషయము కూడా మున్సిపాలిటీకి పాలకవర్గానికి తెలుసు అనే విషయాన్ని పట్టణ ప్రజలందరికీ తెలుపుతున్నట్లు చెప్పారు. ఆ స్థలాల మీద ఎలాంటి కేసులు ఉన్నా వాటిని ప్రభుత్వ, ప్రజల న్యాయ సలహాల మేరకు ఎంత ఖర్చుకైనా వెనకాడకుండా న్యాయస్థానాల్లో కొట్లాడుతామని ప్రజలందరికీ ఈ సందర్భంగా మాట ఇస్తున్నాము. కాబట్టి తూప్రాన్ ప్రజలు ఎవరూ కూడా ప్రభుత్వ స్థలాల పట్ల తూ-ప్రాన్ మున్సిపాలిటీకి గాని పాలకవర్గానికి గాని ఉన్న చిత్తశుద్ధికి శంకించాల్సిన అవసరం లేదన్నారు. గతంలో కొందరు తూప్రాన్ కు




చెందిన సర్వేనెంబర్ 356 హనుమాన్ దేవాలయం భూములను బీఆర్ఎస్ బడా నేతలు దురాక్రమణ చేసే ప్రయత్నం చేయగా దానిని విజయవంతంగా అడ్డుకున్నాము. అంతే కాకుండా ఇటీవల కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు నల్లాల బాయిని ఆక్రమించుకోవాలని చూసినప్పుడు వెంటనే స్పందించి ఆ బావిని మున్సిపల్ అధీనంలోకి తీసుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు స్వార్థంతో, సంకుచిత స్వభావంతో చేస్తున్న పనులకు మున్సిపాలిటీ కార్యాలయానికి గానీ, పాలకవర్గానికి గానీ సంబంధం లేదని తెలియజేస్తున్నాము. ప్రభుత్వ స్థలాలను, మున్సిపల్ ఆస్తులను ఎవ-రైనా చెర పట్టినట్టయితే తప్పకుండా వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ హెచ్చరించారు

# మారుతి మిత్రమండలి మారుతి నగర్ కుంకుమ పూజ కార్యక్రమం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:శుక్రవారం రోజు స్థానిక 48వ డివిజన్ మారుతి నగర్ మారుతీ మిత్ర మండలి గణేష్ మండపం వద్ద శుక్రవారం రోజున కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణేశుని కుంకుమ పూజ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు బహుమతులు ఇవ్వడం కూడా జరిగినది ఇట్టి కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, పాల్గొనడం జరిగినది.

# జీడిమెట్ల క్రేన్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అతి ఘనంగా అన్నదాన కార్యక్రమం





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పరిధిలోని డి పి కాలనీ లో గణనాధుని నవరాత్రుల సందర్భంగా జీడిమెట్ల క్రేన్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరగడానికి విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఆ గణనాధుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల క్రేన్ అసోసియేషన్ సభ్యులు రగోతమ రెడ్డి, సంతోష్ కుమార్, సంజయ్, కిరణ్ కుమార్, రామ, సత్యనారాయణ, శ్రీనివాస్, సునీల్, నాగరాజు, రాము, భరత్, రామారావు, కృష్ణ, గంగు నాయుడు, ప్రసాదు, సంతోష్, రమణ, సతీష్, వీరబాబు, డి పి కాలనీ ప్రెసిడెంట్ శేఖర్ గౌడ్, సుధీర్ రెడ్డి, వాసు, రంగస్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్ల ఏలాంటి ప్రయోజనం లేదు




భాజపా కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: దేశంలో ప్రతిపక్షంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్ర మాజీ ఐటి శాఖ మంత్రి రాజు చంద్రశేఖర్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా పాల్గొనీ మాట్లాడరు. తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పార్టీ లక్ష్యాన్ని ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ హవా కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దశలో నడుస్తుంది అన్నారు కేంద్ర మాజీ ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్. మారిన భారత్ కు మారుతున్న భారత్ ను ప్రపంచానికి చాటి చెప్పేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గతంలో నూటికి 95 శాతం సెల్ ఫోన్ లు మన దేశానికీ దిగుమతి అయ్యేవి. మోది అధికారంలోకి వచ్చిన తరువాత ఐ ఫోన్.. ఆపిల్ లాంటి ఫోన్లు నూటికి నూరు శాతం భారత దేశంలో తయారు అయ్యి విదేశలకు ఎగుమతి అవుతున్నాయి ఎంపి తెలిపారు. అపిల్ కంపినినీ, భారతదేశంలో ప్రారంభించిక 6.5 లక్షల కొత్త ఉద్యోగాలు ఇచ్చింది అన్నారు. ప్రపంచంలో తయారయ్యే మొబైల్లో 20 శాతం ఆపిల్ మె-ుబైల్స్ భారతదేశంలో తయారవుతున్నాయి ఇది నరేంద్ర మోడీ సాధించిన ఘనత అన్నారు. 6.5 లక్షల ఉద్యోగాలలో 70% మహిళలకు ఉపాధి కల్పించామని చెప్పారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాలేదనీ విమర్శించే వారికి ఇదే నిదర్శనం అన్నారు. ఇంకా ఐదు సంవత్సరాల తర్వాత 50% ఆపిల్ మొబైల్ మన భారతదేశంలో తయారవుతావని పేర్కొన్నారు.

# ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తులు వేగవంత చేయాలి

**ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.**






వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై సంబంధిత ఇరిగేషన్ ఏఈలు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ తో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమర్ధవంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని,. ఎల్ఆర్ఎస్ కింద మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల వర్గీకరణపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పంచాయతీరాజ్ ఇరిగేషన్ సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడత ప్రజా పాలన ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఈ ప్రక్రియ కొనసాగించడానికి సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈనెల 17వ తారీఖున ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని. అన్ని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయపతాక ఆవిష్కరణ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఇన్చార్జ్ అధికారి కరుణాకర్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు, ఇరిగేషన్ ఏఈలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన మైనంపల్లి హనుమంతరావు సొంత డబ్బుతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తా





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పా-ఠశాలలో నిర్వహించిన టోర్నమెంట్ కు శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనాంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరై వివిధ ఆటలలో విజేతల గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైస్కూల్ లో ఉన్నటువంటి టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం కోసం మరియు వివిధ సమస్యలను తన యొక్క సొంత డబ్బుతో పనులు చేపిస్తానని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ మధు-సూదన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు లష్కరి శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, పరశురాం గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, రామచందర్, పద్మారావు, అక్బర్, కృష్ణ, కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

**పాలన అధికారి రాహుల్ రాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందని పాలనధికారి రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అక్కన్నపేట గ్రామంలో ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాన్ని, అంగన్వాడి సెంటర్, వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను జిల్లా పాలనాధికారి పరిశీలించారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా మండలంలో కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. తొలుత మండల అక్కన్నపేట గ్రామంలో పర్యటిస్తూ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓ వీధిలో తాగి పడేసిన ఖాళీ కొబ్బరిబోండాలను పరిశీలించి అనంతరం పలువురు ఇళ్లకు వెళ్లి నీటి తొటి తొట్టిలను పరిశీలించారు. నిల్వ నీటిని తీసేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి శుక్రవారం మండలాల్లో, గ్రామ పంచాయతీల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. మురుగు కాల్వల శుభ్రత, కాల్వల చెత్తను ట్రాక్టర్ ద్వారా తొలగించుట, రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించుట, ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించుట, గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లి నీటి తొట్టెలలోని నీటి నిల్వలను శుభ్ర పరచుట, ఆశాలతో ఇంటి సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించుట, నీటి ట్యాంకులను శుభ్ర పరిచి వాటిలో ఆయిల్ బాల్స్ వేయించుట, నీటి ట్యాంకుల ట్యాపుల వద్ద పేరుకుపోయిన నాచును శుభ్ర పరచుట, ఊర్లలో ఫాగింగ్, బ్లీచింగ్



చేయించుట, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు ప్రబలకుండా నిరంతరం జాగ్రత్తగా ఉండేలా ఇళ్లను, ఇంటి పరిసరాలను శుభ్ర పరచుట, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త వాహనాల్లో వేయుట, వంటి పనులను చేపట్టారన్నారు. అనంతరం వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని తాసిల్దార్ కి సూచించారు. అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సెంటర్లో టీచర్లు పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్ని గుర్తించి, ప్రతి 15 రోజులకోసారి సరైన పద్ధతిలో బరువులు, ఎత్తు కొలతలను తీసి ఆన్లైన్లో సరైన విధంగా నమోదు చేయాలని, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సూపర్వైజర్ ల పర్యవేక్షణలో తల్లిదండ్రులకు చిన్నారుల స్థితిని తెలియజేయాలన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతి సెక్టార్ సమావేశంలో పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ఆరా తీయాలని, వారి స్థితి వివరాల నివేదికను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజిని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి: రవికుమార్ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు సిద్ధి వినాయకుని వేద బ్రాహ్మణుతములచే పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం పొందిన అనంతరం వివేకానంద యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వంటకాలకు అన్నం పరబ్రహ్మం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని యూత్ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వినాయకుని వద్ద నిర్వహిస్తున్న మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భగవంతుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా వినాయక భక్త శ్రద్ధతో ఘనంగా నిర్వహించారు ఈ మహానదాన కార్యక్రమంలో మున్నూరు మాణిక్యం. మురంగిపల్లి రామ్ రెడ్డి. చర్ల విష్ణువర్ధన్ రెడ్డి. చర్ల గౌతమ్ రెడ్డి .పట్లోళ్ల దశరథ్ రెడ్డి .లక్దారం విజేందర్ రెడ్డి. చెర్ల నారాయణరెడ్డి. పట్లోళ్ల చిన్నారెడ్డి. వడ్ల విజేందర్. లకుడారం నారాయణరెడ్డి. మొరంగిపల్లి గంగారెడ్డి. బొంతు రెడ్డి గారి ప్రశాంత్ రెడ్డి . బొంతు రెడ్డి గారి నారాయణరెడ్డి. నారాయణరెడ్డి .మున్నూరు



నరసింహులు. డాకూరి కృష్ణారెడ్డి పట్లోళ్ల రామచంద్ర రెడ్డి. లక్దారం .యాదిరెడ్డి పాండవ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం.

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇమంపూర్ గ్రామ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు, పంతులు దత్తు శర్మ ఆధ్వర్యంలో సిద్ధి వినాయకుని వేద బ్రాహ్మణుతములచే గణపతి హోమం , చంద్ర హోమం , చంద్రం పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం పొందిన అనంతరం వివేకానంద యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వంటకాలకు అన్నం పరబ్రహ్మం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని యూత్ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వినాయకుని వద్ద నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భగవంతుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా వినాయకుడిని భక్త శ్రద్ధతో వేడుకున్నారు, ఈ మం-నదాన కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# టేబుల్ టెన్నిస్ పోటీలలో ఎంపికైన సుద్దపల్లి గురుకుల విద్యార్థిని




ఆర్మూర్ సెప్టెంబర్ 13, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ సావన్ కుమార్ : నిజామాబాద్ జిల్లా సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థి స్పందన టేబుల్ టెన్నిస్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ నలిని ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన క్రీడాకారిణి ని ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, పి.డి అనూష, పి.ఈ టి శ్రీలత ,ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 'ప్రజాపాలన' ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతు జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీటింగ్లో ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గంగాధర్, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలి



కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని 47 వ వార్డు కౌన్సిలర్ బైర్ శైలేందర్ గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం 47 వార్డులో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు వినాయకునికి పూజలు చేయడం వల్ల కష్టాలు తొలగిపోతాయని వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని జ్ఞానం, శ్రేయస్సు అదృష్టానికి స్వ-రూపుడుగా వినాయకుడిని కొలుస్తామని ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోల సాయి, ఖమ్మంపాటి శ్రీనివాస్, శ్రీనివాస (ట్రైసన్), రేణుబాబు, నేరెళ్ల మధు, పోతుగంటి ఉదయ్, పోలా ఉదయ్, నజీర్, రెడ్డి మల్ల శ్రీను, సందీప్, నగేష్, కృష్ణ, మధు, గోపి, దీపక్, సాయి, చల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్ల ఏలాంటి ప్రయోజనం లేదు

**భాజపా కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:దేశంలో ప్రతిపక్షంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వలన



ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్ర మాజీ ఐటి శాఖ మంత్రి రాజు చంద్రశేఖర్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా పాల్గొనీ మాట్లడరు.తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పార్టీ లక్ష్యాన్ని ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ హవా కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దశలో నడుస్తుంది అన్నారు కేంద్ర మాజీ %×% శాఖ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్. మారిన భారత్ కు మారుతున్న భారత్ ను ప్రపంచానికి చాటి చెప్పేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గతంలో నూటికి 95 శాతం సెల్ ఫోన్ లు మన దేశానికీ దిగుమతి అయ్యేవి. మోది



అధికారంలోకి వచ్చిన తరువాత ఐ ఫోన్. ఆపిల్ లాంటి ఫోన్లు నూటికి నూరు శాతం భారత దేశంలో తయారు అయ్యి విదేశలకు ఎగుమతి అవుతున్నాయి ఎంపి తెలిపారు. అపిల్ కంపినినీ, భారతదేశంలో ప్రారంభించిక. 6.5 లక్షల కొత్త ఉద్యోగాలు ఇచ్చింది అన్నారు. ప్రపంచంలో తయారయ్యే మొబైల్లో 20 శాతం ఆపిల్ మొబైల్స్ భారతదేశంలో తయారవుతున్నాయి ఇది నరేంద్ర మోడీ సాధించిన ఘనత అన్నారు. 6.5 లక్షల ఉద్యోగాలలో70% మహిళలకు ఉపాధి కల్పించామని చెప్పారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాలేదనీ విమర్శించే వారికి ఇదే నిదర్శనం అన్నారు. ఇంకా ఐదు సంవత్సరాల తర్వాత 50% ఆపిల్ మొబైల్ మన భారతదేశంలో తయారవుతావని పేర్కొన్నారు.

# కబ్జాను అడ్డుకున్న గ్రామస్తులు.

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్



పట్టణంలో గల పిట్టల లచ్చి గోరి స్మశాన వాటిక స్థలాన్ని కొందరు కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తులు చదును చేయిస్తున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు అడ్డుకున్నారు తూప్రాన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం మధ్యన గల పిట్టల లచ్చి గోరి స్థలంగా గతంలో గ్రామం కు చెందిన రెండు వర్గాల( పద్మశాలీలు గౌడ కులస్తులు) స్మశాన వాటికగా వాడుకునేవారు స-ుమారు 50 సంవత్సరాల క్రితం స్మశాన స్థలంగా ఉండేది తూప్రాన్ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందడంతో శవాలను పాతి పెట్టడం మానేయడంతో ఆ స్థలం ఖాళీగా ఉండేది గతంలో 20 సంవత్సరాల క్రితం ఆ స్థలాన్ని ఒక వర్గం వారు విక్రయించే ప్రయత్నాలు జరిగాయి గ్రామస్తులు అడ్డుకోవడంతో ఆ స్థలాన్ని వాడుకంలోకి రానీ స్మశాన వాటికగా ఉండేది గత పాలకులు దానిని ఖాళీ స్థలం గా ఉంచారు ఒక వర్గం వారు అమ్ముకునే ప్రయత్నాలు చేసిన గ్రామస్తులు అడ్డుకోవడంతో అన్ని వర్గాల వారి ప్రజలు సమావేశమై ఇది గ్రామపంచాయతీ కి చెందిన స్థలంగా నిర్ణయించారు శుక్రవారం ఉదయం కొందరు గ్రామస్తులు జెసిబి ట్రాక్టర్ల సహాయంతో స్థలాన్ని చదును చేయడంతో పాటు అక్కడ ఉన్న చెత్త తొలగిస్తున్న క్రమంలో గ్రామస్తులు దానిని అడ్డుకున్నారు ఇది వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది స్మశాన వాటిక ఖాళీ స్థలంగా ఉన్న స్థలాన్ని అమ్ముకునే ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాపించడంతో ప్రజల గుమగుడి అడ్డుకున్నారు విషయం తెలిసిన పోలీసులు ఇది వర్గాలను చదరగొట్టి పంపించి వేశారు పురపాలక సంఘం కు చెందిన విఆర్వో పోచయ్య స్థలాన్ని సందర్శించి ఏవైనా ఆ క్షణం ఉంటే మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు ఆ స్థలంలో ఒక వ్యాపరి వ్యక్తి రేకుల షెడ్డు విషయాలనే దాని తొలగించాలని తీవ్రవాభివాదం జరిగింది దీనితో పోలీసులు అడ్డుకొని మున్సిపల్ వారికి పోలీసు శాఖకు ఫిర్యాదు చేయాలని సూచించారు తాము స్థల రికార్డులను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ పాలకవర్గం పరిశీలించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ సిబ్బంది తెలిపారు

# ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**

వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: ఆయిల్ ఫామ్ సాగుకు జిల్లా అనుకూలమైన ప్రాంతమని, రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్రాజ్ అధికారులకు సూచించారు.శుక్రవారం మెదక్ పట్టణంలో గల నర్సిఖేడ్ ఏరియాలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ ఫామ్ తోటలకు అనుకూలంగా ఉందని ఆయిల్ ఫామ్ పరిశోధనా సంస్థ పెదవేరి మండలం ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధ్రువీకరణ జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాలో ( 2 ) వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగుకు ప్రణాళికలు చేసుకోవడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1176 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఇప్పటివరకు 25 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలు పెట్టడం జరిగిందని చెప్పారు. 2023 -24 సంవత్సరం మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరఫరా చేయుటకు మరియు దిగుబడిని కొనుగోలు చేసి నూనె ఉత్పత్తి చేయుటకు ఈ జిల్లాలో ఫ్యాక్టరీ నిర్మించుటకు లివింగ్ ఫుడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 25 ద్వారా జారీ చేయడం జరిగిందన్నారు. లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మొక్కలు ఉత్పత్తి చేయుటకు చెల్మెడ గ్రామం నిజాంపేట మండలంలో 43 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2023- 24 సంవత్సరంలో 74 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చెప్పడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ద్వారా 336 ఎకరాలకు సంబంధించి 13 లక్షల రూపాయల సబ్సిడీని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఒక రైతు గరిష్టంగా 12. 50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై 90 % రాయితీ సదుపాయం కల్పించబడునని చెప్పారు. ఒక ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలకు 9,650 మొదటి సంవత్సరం సబ్సిడీ ఇవ్వడంతో పాటు, అంతర్ పంటల సాగు కొరకు మొదటి ,రెండవ, మూడవ, నాలుగవ సంవత్సరాలకు గాను 26,450-00 సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన



నాలుగో సంవత్సరం తర్వాత నిరంతర దిగుబడి వస్తు 10 నుంచి 12 టన్నులు దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రస్తుతము ఒక టన్ను ఆయిల్ ఫామ్ గెల 14,500 ఈ లెక్కన సంవత్సరానికి (01) లక్ష 74 వేల ఆదాయం వచ్చునని అన్ని ఖర్చులు పోను సంవత్సరమునకు ఒక ఎకరానికి 01 లక్ష 20 వేల ఆదాయం సమకూరునని పేర్కొన్నారు.రైతులు తమ ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక చార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపెనీ వారు రైతులకు ఇబ్బందికలగకుండా ప్రతి 20 కిలోమీటర్లకు ఒక సేకరణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంపెనీ వారు గెలలను కొనుగోలు చేసిన తర్వాత నియమ నిబంధన ప్రకారం 14 రోజుల్లోపు రైతు ఖాతాలకు డబ్బులు జమ చేయబడుతుందని చెప్పారు మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడులు మరియు లాభం పొందాలని ఆకాంక్షించారు. ఇతర వివరాల కోసం ఉద్యానవనాధికారి మెదక్ (8977714423), ఉద్యానవన అధికారి నర్సాపూర్ (8977714422) సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టి పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,ఉద్యానవన అధికారులు రచన ,సంతోష్ కుమార్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ, జిల్లా ఆయిల్ ఫామ్ విస్తరణాధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు

# క్షత్రియ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

ఆర్మూర్ సెప్టెంబర్ 13, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ సావన్ కుమార్ : ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్ లో గల క్షత్రియ హనుమాన్ యూత్ వినాయక మండపం వద్ద శుక్రవారం విగ్రహ నిర్వాహకులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు నాయకులు, వివిధ సంఘాల నేతలు మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షత్రియ హనుమాన్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు తండోప తండాలుగా కదిలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు ఆరగించారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహ దాత మామిడి శ్రీనివాస్ అనిత దంపతులను గణేష్ మండలి సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడి లక్ష్మీనారాయణ, ఖాందేష్ ప్రవీణ్, దొండి శ్రీనివాస్, మామిడి శ్రీనివాస్, ఖోడే శ్రీనివాస్, దత్తాద్రి, దోండి అనిల్ కుమార్, పోహార్ గంగా మోహన్, నవీన్ కుమార్, క్షత్రియ హనుమాన్ యూత్ సంఘం



సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794